# అతకని బతుకులు

— పెద్దకథ —

శ్రీ "నడింపల్లి"

మసక చీకటిలో మెరిసిన తారామండలాన్ని చూచి మానవుడు భ్రమిస్తాడు. నిర్మల వాతావరణంలోని ప్రశాంతతకు గంగవెర్రులెత్తిన మనస్సును అదుపుకోలేక విలపిస్తాడు; అరుణోదయంలోని మొండి వెలుగుకు జడిసి పరుగెత్తుతాడు. కాని తరుముకొస్తున్న ఆశాకిరణాలు ఆగవు; అతనిమీదిగా దాటిపోతవి. చివరికి వెనకబడ్డ తనని తాను నిందించుకొని, తిరిగి తరుముకొస్తున్న చీకటిరేఖల భీకరాట్టహాసానికి కుదించుకుని నిలబడ్తాడు, మరుసటి దివారంభపు చల్లదనానికి ఎదురుచూస్తూ.

## 1

పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ గుఱ్ఱం పరుగెత్తుతున్నది. 'రంయి'మని చలిగాలి యీ చెవిలోంచి ఆ చెవిలోకి కొడ్తుంటే ముడుచుకుని కూర్చున్నాను. జట్కావాడు హెచ్చరికలిచ్చుకుంటూ గుఱ్ఱాన్ని హుషారు చేస్తున్నాడు, యీలవేసుకుంటూ. దూరంగా చెట్లచాటున కొండలు దాక్కొని పరుగెత్తుతున్నై. అప్పుడే ఆకాశంలోకి చంద్రుడుదయించాడు; తెల్లవారటానికింకా గంటన్నర వ్యవధి ఉంది.

"అయితే ఇప్పుడా ప్రాంతంలో ఎవరూ లేరా?" అనడిగాను, వెలవెలబోతున్న నక్షత్రాలవంక చూస్తూ. జట్కావాడికి వినపడ్డట్టు లేదు; "బాబూ?" అన్నాడు, మళ్ళీ అడగమన్నట్టు. వెనక్కిపోతున్న రోడ్డువంక చూస్తూ, 'ఇప్పుడా ఆశ్రమంలో ఎవరున్నారు?" అన్నాను.
"ఎవరుంటారు బాబూ? అంతా కాళీగానే ఉంది" అన్నాడు, నిర్లిప్తంగా. కాసేపుండి, "ఓ ముసలాయనుంటాడు- ఆయన, స్వాములారు పోయింతర్వాత చాలా కాలానికిగాని రాలేదు" అన్నాడు. నేను మాట్లాళ్ళేదు. జట్కా హుషారుగా పోతున్నది.

"ఎక్కణ్ణుంచి వచ్చాడీ ముసలాయన?" అన్నాను, కాసేపుండి.

"అదేరికి తెల్దు బాబయ్యా- ఎవుర్తోటీ మాటాడను గూడ మాటాడ్డు. నాలుగు రోజులకింద పోలీసోళ్లు అనుమానంసేసి, తిరిగిపోయారు." అన్నాడు.

"ఆయనగాక ఇంకెవ్వరూ లేరా?" అన్నాను.

"లేరు బాబయ్యా" అని జట్కావాడు, గుఱ్ఱాన్ని అదిలించాడు.

ఉషః కాంతి వెల్లివిరిసింది; జట్కా ఆశ్రమం ముందాగింది; దిగి, చుట్టూ పరికించాను. చాలా కాలంనుంచి ఆప్రాంతంలో ఎవళ్ళూ నడిచినట్టైనా లేదు. మంచు దట్టంగా పడ్తున్నది. నెత్తికి ముసుగులాక్కుని బైలుదేరాను, జాగ్రత్తగా దోవ వెతుక్కుంటూ. జట్కావాడు వెళ్లిపోయినాడు, "సాయంత్రం వస్తా బాబయ్యా" అనుకుంటూ.

మెల్లి మెల్లిగా అడుగులేసుకుంటూ లోపలికి వెళ్ళిపోయినాను. కొంతకాలం కిందట అన్నదానాలు అవీ చేసిన కొంప లింకా అట్లాగే అఘోరిస్తున్నై. దివారంభానికి ప్రపంచమంతా మేల్కొంటున్నది. గజిబిజిగా అల్లుకున్న పొదల మాటుగుండా నడిచి మెల్లిగా ఆశ్రమాంతర్భాగానికి వెళ్ళిపోయినాను.

ఆ నిశ్చల వాతావరణం నన్ను ముగ్ధుణ్ని చేసింది. తన్మయత్వంలో రెండశ్రువులు రాల్చాను. నాతోపాటు శకుంత సంతానమంతా కిలకిల జలిబిలి పలుకులు పలికింది. ఈ తపోవనం చూపించుకున్నందుకు నన్ను నేనే అభినందించుకున్నాను.

అది శిథిలమైపోతున్న కుటీరం; ప్రాంగణంలో నిశ్చల విగ్రహంలాగా కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు. నా హృదయం కొట్టుకుంది. పరుగెత్తుకునివెళ్ళి ఆయన పాదాలమీద మోకరించి ఆనందోద్రేకంలో వెక్కివెక్కి ఏడ్చాను. తన మోడుబారిన హస్తంతో నా తల నిమిరాడు, నిశ్శబ్దంగా. తలయెత్తి ఆయన కళ్ళల్లోకి చూశాను; అవి దివ్యజ్యోతుల్లా వెలుగుతున్నై. మెల్లిగా చిరునవ్వు నవ్వారు; కళ్ళు దించేసుకున్నాను.

సూర్యరశ్మి చెట్ల ఆకులసందుల్లోంచి దూసుకుని వస్తున్నది, మెల్లిగా. నిశ్శబ్దంగా నిలబడి పోయినాం, ఇద్దరమూ.

"ఏ ఊరు నాయనా?" అన్నాడు, నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

ఏ ఊరని చెప్పను? "నాకో ఊరు లేదు స్వామీ" అన్నాను.

స్వామి నవ్వి ఊరుకున్నారు, పైవేపు చూస్తూ.

"కాని నీవల్ల ఇంకా లోకానికి పని ఉన్నది, నాయనా! పసివాడివి" అన్నారు, గంభీరంగా.

నేను వెర్రిగా ఆయన ముఖంవంక చూశాను.

దూరంగా కారు హోరను మోగింది; స్వామి చిరునవ్వు నవ్వారు.


"నీవృత్తి ఏమి నాయనా?" అన్నారు, మళ్ళీ; చెప్పాను.

"ఓ! బ్రహ్మాండమైనది నాయనా! నీవు లోకానికి గురువు కాదగ్గవాడివి; తెల్లవారిందాకా కనిపెట్టుకూర్చో - వెళ్లు" అన్నారు.

నేను కదల్లేదు. సన్నగా మెరుస్తున్న చెట్లవేపు, వాటిమధ్య కాలిబాటవేపు చూస్తున్నాను. నా హృదయంలో మెరుపు మెరిసింది; స్వామి దీర్ఘంగా నవ్వారు.

"లలితా! తొందరగా, రా!" అని ఆశ్రమం ప్రతిధ్వనించింది, ఆ బాటవెంటనే వస్తున్న ముసలాయన పలుకుల్ని. వెనకనే పరుగెత్తుకుని వచ్చింది, చిన్నపిల్ల. వాళ్ళిద్దరూ మమ్మల్ని సమీపించిందాకా అటువేపే చూస్తున్నాను. ఆ ముసలాయన వచ్చీ రావటంతోటే స్వామి పాదాల్ని కళ్ళకద్దుకుని వారి ఆసనం పక్కనే తిష్ఠవేశాడు, లలితను పక్కనే కూచోపెట్టుకుని. కాసేపైంతర్వాత నిశ్శబ్దాన్ని ఛేదించుకుంటూ, "మాది గుంటూరు జిల్లా, స్వామీ - తమ దర్శనంకోసం చాలా దూరంనుంచి వచ్చాను" అన్నాడు, ముసలాయన. స్వామి మాట్లాళ్ళేదు; నా కుతూహలం ఎక్కువైంది.

"చాలాకాలం మద్రాసు హైకోర్టులో జడ్జీగా పనిచేసి, కొద్దికాలం కిందటే రిటై



"ఇంత చిన్నతనంలో భక్తిమార్గంపట్టుబడటం నిజంగా అదృష్టం"అన్నారు జడ్జీగారు.

నాను. జీవితశేషాన్ని మహాత్ముల సన్నిధిలో గడపాలని ఉంది" అన్నారు జడ్జీగారు, లలిత తల నిమురుతూ; నా కళ్లు చెమ్మగిల్లినై. లలిత వెర్రిగా స్వామి గడ్డం కేసి చూస్తున్నది.

"మీ దర్శనంవల్ల నా జన్మ తరించింది" అన్నారు జడ్జీగారు, కాసేపటికి. స్వామి కొద్దిగా చలించినట్టు కనపడ్డారు.

స్వామి కళ్ళుమూసుకుని కూర్చున్నారు. మెల్లిమెల్లిగా సూర్యరశ్మి ఎక్కువైంది. కప్పుకున్న దుప్పటి పక్కనే పెట్టి పద్మాసనం వేసుకుని కూర్చున్నాను. జడ్జీగారు లలిత తల నిమురుతూ రామనామం జపిస్తున్నారు.

కాసేపటికి స్వామి కళ్ళు తెరిచారు. మెల్లిగా కూచున్న చోటునుంచి కదిలి, "తాయీ" అని పిలిచారు; నిండు మేఘాల్లోంచి వినబడే గర్జనలాగా ఉంది, ఆ పిలుపు. పదహారు, పదిహేడేళ్ళ ముగ్ధ కదిలివచ్చింది, ఆశ్రమం చాటునుంచి.

"వీళ్ళని చూశావా, అమ్మా?" అన్నారు స్వామి.

సుందరి కళ్లు తెరచి మావేపు చూసింది.

"నమస్కారం చెయ్యమ్మా" అన్నారు స్వామి; మేమంతా ప్రతినమస్కారం చేశాం.

"మన కివ్వాళ సుదినం. భగవంతు డే రోజూ నా మనకిందరు అతిథుల్ని పంపించలేదు. జాగ్రత్తగా కనిపెట్టి చూడమ్మా" అన్నారు స్వామి. తాయి తల ఊపి వెళ్లిపోయింది; నేను ఆమె కనుమరుగై పోయే వరకూ చూస్తునే ఉన్నాను.

స్వామి మళ్లీ తమ స్థానంలో కూచున్నారు; లలితవంక చూస్తూ, "మనమరాలా?" అన్నారు. జడ్జీగారు తలకాయూపి, నావంక చూశారు.

"ఇతను మీకంటె కొంచెం ముందే ఇక్కడికి రావటం సంభవించింది; ఇంకా కన్నులు తెరవని పసిపాప" అన్నారు స్వామి, జడ్జీగారి అభిప్రాయం గ్రహించి. నేను తలవంచుకుని కూర్చున్నాను.

"ఏ ఊరు నాయనా, మనది?" అన్నారు జడ్జీగారు.

స్వామి కల్పించుకుని, "ఎవరమైనా ఏ ఊరు మనదని చెప్పలేగలంటండి? ఋణానుబంధం తీరేంతవరకే ఏదైనా" అన్నారు. "నిజం" అన్నారు జడ్జీగారు, భక్తి పురస్సరంగా నిట్టూర్చి.

కొంచెంసేపు నిశ్శబ్దం ఆవరించింది.

"ఇంత చిన్నతనంలో భక్తిమార్గం పట్టుబడటం నిజంగా అదృష్టం" అన్నారు జడ్జీగారు, నన్నుద్దేశించి. స్వామి మాట్లాడలేదు; చిరునవ్వుతో నావేపు చూశారు. "చూడండి, మా జన్మలన్నీ నికృష్టంగా వెళ్లిపోయినై. పనికిమాలిన లౌకిక వ్యవహారాలల్లో చిక్కుకుని అమూల్యమైన ఆముష్మికాన్ని తలదన్నుకున్నాం" అన్నారు జడ్జీగారు, పశ్చాత్తాపం కన

## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు, ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)



## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, దిక్కొక, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.



కాశ్మీర్

అన్నిదగ్గులకు అమోఘమైనది

గిరిజా & కో. రాజమండ్రి


# ★ అతకని బతుకులు ★

బరుస్తూ; స్వామి శూన్యంగా నవ్వి ఊరుకున్నారు.

"నీవు నిజంగా అదృష్టవంతుడివి, నాయనా! దైవం నీకు ఇంత పసితనంలోనే మంచిమార్గం చూపించాడు. నిన్ను కన్న తల్లిదండ్రులు చాలా పుణ్యాత్ములు" అన్నారు జడ్జీగారు నా వేపు తిరిగి. నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగినై.

## 2

మనస్సు క్షణక్షణం ముక్కలైపోవటం మొదలుపెట్టింది. నన్ను నేను తరచి చూసుకున్నాను, యీ అంతులేని ఆవేదనకు మూలం ఎక్కడైఉంటుందా, అని; ఎక్కడా అందలేదు. కాలేజీనుంచి వచ్చి వాకిట్లో కుర్చీ వేసుకుని కూర్చున్నాను. అప్పుడే సన్నని చలిగాలి ఆరంభమైంది.

ఆలోచించాను- యీ కష్టప్రపంచంలో కాలప్రవాహానికి ఎదురీదుకుంటూ చావు బ్రతుకులమధ్య ఇంతిమంది యీ విధంగా సతమతమైపోవటం ఎందుకో, అని. అర్థాకలితో కడుపు మాడ్చుకుంటూ, నిలవటానికి నీడలేకపోయినా ఇందరు జీవితాల్ని నెట్టుకుపోతుంటే నెలకు యిన్నూర్లు తెచ్చుకుంటున్న ఒంటరిగాణ్ని - నాకీ అవస్థ ఏమిటా అని కుమిలిపోయినాను. సంపూర్ణంగా కనబడుతున్న నా జీవితంలో నాకే ఏదో లోటు కనబడి, వెక్కిరిస్తున్నది.

బహుశా కొంతకాలం అలా తిరిగివస్తే మనశ్శాంతి లభిస్తుందేమో ననుకున్నాను. దూరంగా సూర్యుడు చెట్లచాటున చేరాడు; చలిగాలి ఎక్కువైంది. లైటు వేసుకుని రూములో కూచున్నాను. గడియారం చేసే శబ్దం మినహా అంతా అయోమయంగా ఉంది.

ఇక ఆలోచించ దల్చుకోలేదు: గట్టిగా కళ్లు మూసుకున్నాను. గడియారం అలారం కొట్టింది ఎనిమిది గంటలు చూపిస్తూ. కళ్లు దెరిచి ఇంటికప్పుకేసి చూశాను. దూరంగా రైలుకూత కూసింది. చప్పున గుర్తువచ్చి పెట్టెదీసి చూశాను: రెండువందల ఎనభై రూపాయలున్నై. రెండువందలు జేబులో వేసుకుని తాళం వేసేశాను. మనస్సు వెక్కిరించింది: మళ్లీ రావటానికి మమకారం ఏమిటని. పెట్టెదీసి మెత్తం వేసుకుని, ఇంటికి తాళంవేసి, రైలుస్టేషనుకేసి నడక సాగించాను, చలి చంపేసే వీధుల్లోగుండా.

చలిగాలి కొట్టటంవల్ల ఊరంతా అప్పుడే దాదాపు మాటు మణిగిపోయింది. ఒంటరిగా వెలుగుతున్న వీధి దీపాలు నన్ను చూసి ముఖం చేటంత చేసుకున్నై. నేను వడివడిగా నడక సాగించాను, చలిగాలి ఎక్కువౌతున్న కొద్దీ.

స్టేషను చేరినా ఎక్కడికిపోవాలనే ప్రశ్న తెగలేదు: ఎక్కడికైనా పొమ్మన్నది, మనస్సు. సరాసరి 'తిరుపతి'కి టికెట్టు తీసుకున్నాను.

వంకరగా మెలికలు తిరిగిపోతున్న రోడ్డువెంటే కొండ ఎక్కటం మొదలు పెట్టాను. అష్టకష్టాలుపడ్తూ ఆయాసంతో

పట్టణవాసం పెద్ద మనిషి ఒకడు ఖర్మంజాలక పల్లెటి దిక్కున జరుగుతున్న పెళ్లికి వెళ్లాడు. పెళ్లి పందిరిలో ఎక్కడ చూసినా మనుష్యులు గుంపులు గుంపులుగా చేరి బిగ్గరగా అరుచుకొంటూ, నవ్వుకొంటూ నానా హంగామా చేస్తున్నారు. బస్తీ మనిషికి విసుగెత్తి పోయింది. ఇక అక్కడ వుండలేక పెళ్లి పందిరి వదిలేసి, దూరంగా పోయి ఒక చెట్టు మొదట్లో కూలబడ్డాడు.

ఐదు నిమిషాలు గడిచే లోగా మీసాల ఆసామి ఒకాయన అక్కడికే వచ్చి, ఆయన పక్కగా కూలబడి "అమ్మయ్య! ఇంత మంది లోనూ నేను పలుకరించ దగ్గ మనిషి మీరు ఒక్కరు యిప్పటికి కనుపించారు" అన్నాడు.

"మీరనేదే నిజమైతే, తమరు నాకంటే అదృష్టవంతులని ఒప్పుకోక తప్పదు." అన్నాడు యీ బస్తీ మనిషి.

# అతకని బతుకులు

ఇట్లవెంటే నడిచివచ్చే ఆ అమాయకులభక్తి ప్రపత్తులకు మనస్సు కరిగి కన్నీళ్ళు కార్చాను ప్రకృతిలోని ప్రశాంతతనంతా గుత్తకు పుచ్చుకుని నిశ్చలంగా నిలబడ్డ ఆ కఠిన శిలాశకలాల నిబ్బరానికి ముగ్ధుణ్నై పోయినాను మనస్సు ప్రపంచాన్నే మరిచిపోయింది ఆనందోద్రేకంలో తన్మయుణ్నై ఏడుకొండలూ దాటిపోయినాను.

దూరంగా గుడిశిఖరం మెరిసింది ఉదయారుణ కాంతిలో మనస్సులోనే మొక్కుకున్నాను లోపలి ప్రాకారం చేరాను జనం ఎగబడి టికెట్లు కొనుక్కుంటున్నారు, స్వామి దర్శనార్థం. చివరకు దైవసాన్నిధ్యానికి గూడా అర్థమే మార్గమైతే, సాంప్రదాయాలు సూచించిన మార్గాలు పాడుబడిపోవా, అనిపించింది స్వామిని చూడకుండానే కొండదిగి వచ్చేశాను రైలు కదలబోతుండగా, దూరంగా వ్యాపించిన నల్లటి నునుపైన పర్వతశ్రేణుల వంక దిగులుగా విట్టూర్చి, కళ్లు తుడిచేసుకున్నాను

రైలు దిగులుగా నడుస్తున్నది కిటికీ తలుపులు మూసేసి, ముడుచుకుని కూర్చున్నాను పెట్టెలో అవతలివేపు పడుచు దంపతులు ఒకళ్ళనొకళ్లామకొని కిటికీలో తలపెట్టి నిద్రపోతున్నారు వాళ్లను చూచినకొద్దీ ఎందుకో అసూయవేసింది కళ్లు మూసుకున్నాను

ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు కళ్లు తెరిచేసరికి రైలు ఏర్పేడు స్టేషన్లో ఆగి ఉంది గబగబా బండిదిగి, చుట్టూచూశాను స్టేషనంతా నిర్మానుష్యంగా ఉన్నది రైలు కీడ్కోలిచ్చి వెళ్ళిపోయింది బిక్కుబిక్కు మంటున్న స్టేషనుదాటి బైటికొచ్చి చూశాను ఒక్కటే జట్కా నిలబడి ఉంది బండివాణ్ని నిద్రలేపి, "ఆశ్రమానికి బండీ కడ్తావా?" అన్నాను వాడు నిద్రమత్తులో, తలకాయూపి, బండి సిద్ధం చేశాడు నేను లోపలికెక్కి ముడుచుకుని కూర్చున్నాను.

## 3

నా భక్తి ప్రపత్తుల్ని గురించి జడ్జీగారు కల్లడించిన ఆశాభావాలు నన్ను కదిలించివేసినై తుమాపణ చెప్పుకుంటున్నట్టు,

"కాని—నే వచ్చింది స్వార్థంకోసం" అన్నాను: జడ్జీగారు అర్థంగాక తెల్లముఖం వేశారు స్వామి మందహాసం చేసి, "స్వార్థం కోసం రానిదెవరు, నాయనా?" అన్నారు, మెల్లిగా లలిత లేచి నిలబడ్డది;


**జయంతి ట్యుటోరియల్ కాలేజి,**

48, హారిస్ రోడ్డు, పుదుప్పేట, మద్రాసు-2.

ఆంధ్ర విద్యార్థి లోకమునకు సుపరిచితులయిన

ప్రొఫెసర్ జయంతి లక్ష్మీనారాయణగారిచే స్థాపింపబడినది

లేబరేటరీ, హాస్టలు, వసతులు కలవు

ఈ కాలేజీలో చదివిన ఏవిద్యార్థి వలననైనను, దీని ప్రాశస్త్యము తెలుసుకొనగలరు. ఆంధ్ర ఐ ఎస్‌సి, బి ఎస్‌సి, క్లాసులు నవంబరు మొదటివారమున ప్రారంభమగును. ప్రాస్పెక్టసుకు నాల్గణాలస్టాంపుతో పైఅడ్రసుకు దరఖాస్తు పెట్టవలెను






కేశవర్ధని రూ 14, షాంపూ రూ 14 అందరు డీలర్లవద్ద లభిస్తాయి
సౌత్ ఇండియా కెమికల్స్, క్రాస్‌కట్ రోడ్, కోయంబత్తూరుకువ్రాయండి

**అబలసుధ**

స్త్రీల కుసుమ వ్యాధులు అకాల ఋతువు, ఋతుబద్ధము, ఋతుశూల, నడుమునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్ల లాగుట, మనస్తిమితము లేకపోవుట నిద్రపట్టకుండుట, కడుపునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును

సీసా రు 3/- వి పి అ 0-14-0

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2

**టాప్‌సాయర్**

వెల రెండురూపాయలు

ఆంధ్రగ్రంథమాల - మద్రాసు

**దాంపత్య రహస్యము**

తెలుగు భాష

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము (ఫోటోలతో) 254 పుటలు పుస్తకం వెల రు 2-0-0పోస్టుఖర్చులు ప్రత్యేకం చంద్రభానుకో, 27 వీటు(AP) జి టి. మద్రాసు.

## సి. కె. సెన్ అండ్ కంపెనీ లిమిటెడ్.

1878 నుంచి ఆయుర్వేద ఔషధములు, ఆసవములు, అరిష్టలు, తైలములు, ఘృతములు, దేశీయ ఔషధములు, పరబతులు మొదలైనవి తయారు చేయుచున్నవారు.

## మాలతీ రసాయన్

అతి మూత్రవ్యాధికి, ఇతర మూత్ర సంబంధ దోషములకు ప్రత్యేకౌషధము. మూత్రవిసర్జనమును చక్కపరచి చక్కెరను, ఆల్బ్యుమెన్‌ను చేరనివ్వదు.

## సంజీబన్ రసాయన్

నపుంసకత్వమును, నరముల బలహీనతకు ప్రత్యేకౌషధము. కృషింపును అరికట్టి అండక్షయమును నివారింప పటుతరముగ పనిచేయును. ఇవి రెండు లేక ఎక్కువ ఔషధములుచేరిన ప్రిస్క్రిప్షనుల రూపమున లభించును.

## జబాకుసుమ్ హౌస్

కలకత్తా 12.

32 సంవత్సరముల అనుభవముగల

## రెడ్డి అండ్ కో., వారి

(రిజిష్టర్డు)

కుష్ఠు, బొల్లి, సుఖ రోగోది

చికిత్సలకు నేడే సంప్రతించండి.

నకలుమందులు చూసి మోస పోకుడు

అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.

హెడ్ ఆఫీస్: రెడ్డి అండ్ కో.,

గోపాలపురం.

(తూర్పుగోదావరి)

బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి, సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహాంపురం, మొదలగు పట్టణములలో.

# ★ అతకని బతుకులు ★

జడ్జీగారు పిల్లని కూర్చోమని కిందకిలాగుతూ "నా కయోమయంగా ఉంది స్వామీ" అన్నారు. స్వామినవ్వి, ఇందులో ఏముంది రహస్యం ?—మనశ్శాంతికోసం పాకులాడటంలో కూడ స్వార్థం ఉందని ఇతని అభిప్రాయం. చూడండి: ఇది నిజంగాదూ ?" అన్నారు. జడ్జీగారు కాసేపాగి, పరమార్థం గ్రహించినట్టు కన్నులరమోడ్చి, "సత్యం" అన్నారు.

స్వామి నాకేసి చిరునవ్వుతో చూస్తూ, స్వార్థంలేని పరమార్థం లేదు నాయనా ; అట్లా అని స్వార్థమే పరమార్థమనుకోకు" అన్నారు. నేను వెఱ్ఱిగా ఆయన కళ్ళల్లోకి చూశాను ; అవి రవంత చెమ్మగిలినట్లనిపించింది, నాకు.

తరువాత జడ్జీగారేవో వేదాంత గ్రంథాల్లోంచి ప్రశ్నలువేసి అనుమానాలు తీర్చుకున్నారు. రెండు చెవులూ రిక్కించి విన్నా, అందులో నాకొక్కటీ అవగతం కాలేదు. ఇంతలో సూర్యుడు నభోవీథిలో నడిమధ్యకెక్కాడు. చుట్టూఉన్న ఆశ్రమ ప్రాంతం పులకరించి పోయింది.

ఇంతలో తాయి వచ్చిం దక్కడికి; అన్ని కళ్లూ అటు వేపే మళ్లినై. "ఇక స్నానాలు కానిచ్చి, జపాలు కానివ్వొచ్చు" అని వెళ్లిపోయింది; ఆ స్వరం నా హృదయంలోని ప్రోడుల్ని చిగిరింప చేసింది. అంతా అక్కణ్ణుంచి లేచాం. స్వామి, జడ్జీగారు జపాల్లో మునిగిపోయినారు. నేను లలితతో మాట్లాడుతున్నాను. "నీ పేరేం ?" అన్నాను

కొంచెం సిగ్గు నభినయించి, "లలిత" అంది.

"ఏం చదువుకుంటున్నా ?"

"నాలుగు" అంది, వాళ్ల తాతకేసిచూసి; ఆయన కళ్లు తెరిచి, చిరునవ్వు నవ్వి, మళ్లీ జపంలో మునిగిపోయినాడు.

భోజనాలైం తర్వాత జడ్జీగారడిగారు : "తాయి, మీ కూతురా స్వామీ ?" అని. స్వామి నిట్టూర్చి, "అవును—నాకు మిగిలిపోయిన ఋణం అదొకటి" అన్నారు. తాయి జాలిగా తండ్రివంక చూసింది. అంతా విశ్రాంతి తీసుకున్నాం.

సాయంత్రం వెళ్ళిపోతూ, "నిజంగా, మీవి తపస్సు చేసుకునివచ్చిన జన్మలు ; అటువంటి అదృష్టం మాకు రమ్మన్నా రాదుగదా, స్వామీ" అని, జడ్జీగారు స్వామి పాదాలు స్పృశించి వెళ్లిపోయినారు. కాసేపటికి కారు బుర్రుమంది. సూర్యరశ్మి మళ్ళీ కరువైపోయింది; వస్తానన్న జట్కావాడు రాలేదు. చలిగాలి మొదలుపెట్టింది.

"ఇక సెలవు తీసుకుంటా, స్వామీ" అన్నాను. తాయి పక్కనే ఉంది. స్వామి మాట్లాడ్లేదు; "మంచిది నాయనా" అని ఆశీర్వదించి పంపించారు. అడుగుల్లో అడుగు వేసుకుంటూ ఆశ్రమం గడిచి రోడ్డుమీదికి చేరాను. అప్పుడే చీకట్లు ఆవరించటం మొదలుపెట్టినై.

* * *

అదంతా ఒక్కసారి మనోఫలకంమీద మెరిసింది. బరువెక్కిన హృదయంతో కనురెప్పలెత్తి చూశాను; తాయి మూర్తి చిరునవ్వుతో వెలిసింది. బల్లమీద లైటు దిగులుగా వెలుగుతున్నది. టైము చూశాను. తెల్లవారుఝామున నాలుగున్నరైంది. సిగిరెట్టు వెలిగించి, గది ఇవతల నిలబడి, సుషుప్తావస్థలోనుండి మేల్కొంటున్న ప్రకృతిని పరికిస్తూ, పిట్టగోడ నానుకుని నిలబడ్డాను.

"జీవితంలో సుఖదుఃఖాల్ని రెంటినీ సమానంగా చూడగలగాలి, నాయనా - అందులోనే మానవుడి పరమావధి ఉంది" అన్న స్వామి పలుకులు గుర్తుకొచ్చినై. కాని జీవితంలో ఏది సుఖమో నిర్ధారించుకోలేక పోయినాను కాలగతిలాగానే మానవుడి జీవితగతి కూడా ఒక యంత్ర కలాపమైపోయింది. కనిచీకటిలో కనుమెరిపించిన పసిపాప తల్లి కనుపాపల్లో పెరిగి, లోకపు వ్యామోహాలల్లో మురిసి, మరిచిపోయి మళ్ళీ అదే నాటకం ఆడటం ఒక సుఖమనిపించలేదు, నాకు. అంతు లేకుండా అర్థంలేని యీ నాటకం ఎక్కడ అంతం కావటం? మానవజీవితానికి లక్ష్యం యీ సంసార సాగరంలో దుమికి, అవతలి ఒడ్డు చేరలేక, తన భారాన్ని తను మోపించిన తన పాపల నెత్తిన రుద్దటమేనా? తను చేసిన అప్పులకు తన తనయుల్ని బాధ్యుల్ని చెయ్యటమేనా ?

అందుకు నా మనస్సంగీకరించలేదు. అసలు లక్ష్యం లేకుండా పుట్టిన మానవుడు ఒక లక్ష్యాన్ని తన నెత్తిన వేసుకోవటంలో అర్థం నాకేమీ అవగతం కాలేదు. కళ్ళు గట్టిగా మూసుకున్నాను, యిక ఆలోచన లేక.

దూరంగా తూరుపు దిశన ఉషాదేవి తల ఎత్తి లోకంవంక చూసింది.

నా పరిస్థితంతా తర్కించుకున్నాను. జీవితంయొక్క సుఖాల్ని అనుభవించటానికి పుట్టినవాళ్ళు బహు కొద్దిమందనిపిం

-చింది. అమాయకంగా లోకంలో కాలం గెట్టుకుపోవటం నాకు చేతకాదని దృఢ నిశ్చయం చేసుకున్నాను.

గదిలోకి వచ్చి, లైటార్పేసి, సిగరెట్టు వెలిగించి కూర్చున్నాను. స్వామీజీ ఆశ్రమంలోని ప్రశాంతత తలపుకొచ్చింది. ముగ్ధుణ్ని బాహ్యలోకం వంక చూశాను: దూరంగా సూర్యోదయ మౌతున్నది.

"నాకు మిగిలిపోయిన ఋణం అదొకటి" —స్వామి పలుకులు గుర్తువచ్చినై; తాయి జాలిచూపులు కళ్ళల్లో మెదిలినై. కఠిన శిలాఖండాలైనా కరిగించివేసే ఆ జాలి చూపులు వాడి తూపుల్లాగా నా హృదయానికి తగిలి బాధపెడుతున్నై. ఒక్క క్షణం ఆత్మపరీక్ష చేసుకున్నాను: కొంపదీసి ఆమెను నేను ప్రేమించటం లేదుగదా, అని. ఏదీ నిర్ధారించుకోలేక పోయినాను. మళ్ళీ ఆశ్రమానికి వెళ్ళి అక్కడే ఉండి పోదా మనిపించింది. గడియారంవంక చూశాను: ఆరుగంటలు దాటింది. దూరంగా సూర్యుడు ఆకాశంలోని కెగబాకు తున్నాడు.

నే నుద్యోగం మానేసి ఆశ్రమానికి వెళ్ళిపోదల్చుకున్న విషయం ఒక్క 'రమణి'కి మాత్రం చెప్పాను, ఆ సాయంత్రం.

"అబ్బో, వేదాంత మెక్కువై పోయిందే?" అన్నాడు, నన్ను నమ్మనట్టు నవ్వి.

కాసేపుండి, "ఒరే - నీ మనస్సులో ఉంది విరాగంకాదు, అనురాగం - నీవు తాయిని లవ్ చేశావా?" అన్నాడు, కొంత పరీక్షగా.

నేను నిరాకరించలేక పోయినాను: "చేశానేమో?" అన్నాను, క్రిందివేపు చూస్తూ.

వాడు బుజం తట్టి, "అందులో అనుమానం ఏమీలేదు - ఉద్యోగానికి రాజీనామా యివ్వట మెందుకు? ఆ పిల్లని మేరేజ్ చేసుకుని తీసుకొచ్చెయ్" అన్నాడు, సలహాగా.

నేను అంగీకరించలేదు: "నేను తాయిని లవ్ చేసినట్టు నా కనుమానంగా లేదురా; ఎందుకనో నాకు ఆ ఆశ్రమంలో తప్ప ప్రపంచంలో ఎక్కడా స్థానం లేదేమో ననిపిస్తుందిరా" అన్నాను.

వాడు నవ్వి, "అక్కడ తాయి లేక పోతే నీకు ఎక్కడా ఉండేదిగాదులే, స్థానం" అన్నాడు

"నా మనస్సంతా మబ్బులుపట్టిన ఆకాశంలా ఉంది; ఆ ఆశ్రమం ఒకటే చిన్న మెరుపులా మెరుస్తున్నది" అన్నాను.

రమణి మాట్లాడకుండా నవ్వు తున్నాడు.

"నేను చాలాకాలంనుంచీ దేనికోసమో వెదుకుతున్నాను; అది అక్కడ మాత్రమే లభ్యమయ్యేట్టుగా ఉన్నది" అన్నాను, దిగులుగా.

"ఆమాట నిజమేలే" అన్నాడు రమణి, నవ్వుతూ.

## 4

చీకటి తరువాత వెలుగు, వెలుగు తరువాత చీకటి చూస్తామనుకోవటం లోకానికి ఒక వెర్రి అపోహ అయిపోయింది. కొందరి బతుకులు వెలుగులోనే తెల్లవారి పోతై; మరికొందరు వెలుగువెంటనే చీకటి చూసి అందులోనే నశించి పోతారు. కాని చాలామందికి జన్మంతా చీకటిలోనే గడిచి పోతుంది. అరుణోదయంకోసం రేయల్లా కళ్ళల్లో వత్తులు వేసుకుని కాచి, మూడో జామునే జీవితాలు చాలిస్తారు, తమ వెర్రి ఆశలకు నవ్వుకొని.

నేను నిశ్చయం మార్చుకోలేక పోయి నాను. కాని రమణి సలహాప్రకారం సెలవు రోజులు సెలవుపెట్టి ఆరోజునే ఆశ్రమానికి బైలుదేరి వెళ్ళిపోయినాను.

నేను ఆశ్రమప్రాంతం చేరేసరికి అప్పుడే తెల్లవారింది. కాని ఎందువల్లనో ఇదివరకటంత సౌఖ్యం అనుభవించలేక పోయినాను, ఆ నిర్మలవాతావరణంలోని అనుభూతికి. ఏదో భరించలేని ఆవేదనతో హృదయం ఉరకలువేసింది; ఉండబట్టలేక కన్నీళ్ళు కార్చాను, ఎందుకో తెలీకుండానే. సూర్యకిరణాలు చెట్ల ఆకుల మీదబడి మెల్లిగా జారిపోతున్నై. ఆశ్రమంలో అడుగుపెట్టి, మెల్లిగా, జంకుతూ నడిచాను, లోపలికి.

స్వామీజీ కళ్ళుమూసుకుని కూర్చుని ఉన్నారు. తమ కుటీరం వెలుపలే నేను మెల్లిగా వెళ్ళి చేతులు జోడించుకుని కూర్చున్నాను. స్వామి చిన్నగా తమలో తాము నవ్వుకుని కళ్ళుదెరిచారు. నమస్కారం చేశాను. స్వామి మాట్లాడలేదు.

"నేను ప్రపంచంలోకి మళ్లీ పోలేను, స్వామీ" అన్నాను; స్వామి మాట్లాడ్లేదు.

"తమ పాదాల్లో మిగతా జీవితకాలాన్ని గడిపేద్దామని ఉన్నది" అన్నాను మళ్ళీ; స్వామి నావంక చూశారు. నేను జాలిగా వారి కళ్ళలోకి చూశాను; స్వామి నవ్వి, నా భుజం తట్టి ఊరుకున్నారు; మాట్లాడ్లేదు. ఇంతలో తాయి వచ్చి, తండ్రికాళ్ళకు మ్రొక్కింది; నా హృదయంలో ఏదో కలుక్కుమంది.


రాబోవు అటలపోటీకి



అమృత
రక్తశుద్ధి
ద్రావకము.



ఛాంపియన్‌షిప్ పోటీంలో
శ్రమకరమైన ఆటలను
ఉద్రేకపూరితమైన క్షణాలను
విస్తారంగా అనుభవించుటకు
చింతా కెగ్గటానికి అతడికి
సహాయపడుతుంది

353 A E

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట,
మద్రాస్.

తమిళనాడుకు ఏజెంట్లు :
ఒరిస్సా. నైజాము. మైసూరు. ఆంధ్రజిల్లాలకు.
సీతారామా జనరల్ స్టోర్సు.
బరహంపూరు — సికిందరాబాదు,
బెంగుళూరు - బెజవాడ - మధుర.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

# ★ అతకని బతుకులు ★

"చూడు నాయనా, మనందరికీ జీవితం మీద ఎప్పుడో ఒకప్పుడు విసుగు కలగటం సహజం; విసుగును విరక్తి కింద అపార్థం చేసుకుని తర్వాత బాధపడ్డావేమో?" అన్నారు స్వామి, కాసేపటికి. నేను మాట్లాడలేదు; దగ్గర్లోనే ఎండి రాలిపోయిన ఆకులవంక చూస్తున్నాను.

"నీ హృదయంలోని బాధ ఏమిటి, నాయనా?" అన్నారు స్వామి, నావీపు నిమురుతూ. తల ఎత్తి ఆయన కళ్లల్లోకి చూశాను; మందహాసం తాండవిస్తున్నది ఆ వయనాల్లో. తాయివంక చూశాను; వెర్రిగా తండ్రి వంకే చూస్తున్నది.

"చెప్పు నాయనా" అన్నారు స్వామి.

"అదే నాకూ అర్థం గావటం లేదు. బహుశా మానవుడికి అవసరమైనదాని కంటె నాదగ్గర ఎక్కువే ఉన్నదేమో! నా పరిస్థితుల్లో జీవితం విసిగించటానికి కారణం లేదు" అన్నాను, మెల్లిగా, క్రిందివేపు చూస్తూ.

స్వామి మాట్లాడ్లేదు.

"ఇంతవరకూ - తాత్కాలికంగా నన్ను క్రూరులుగా గించినా, పట్టుమని పది రోజులు నాకానందదాయకంగా ఉన్న దొక్కటీ లేదు శాశ్వతంగా నా మనస్సుని సంతోషపెట్టే వస్తువుకోసం వెదుకుతున్నాను" అన్నాను, మెల్లిగా.

స్వామి యీ తడవ గూడ మాట్లాడ్లేదు.

"ఎందుకనో నా మనస్సు ప్రశాంతంగా ఉండలేక పోతున్నది. అది ఏమి కోరుకుంటున్నదో తెలీకుండా ఉన్నది" అన్నాను.

స్వామి మౌనంగా పైకి చూస్తున్నారు; తాయికళ్లు చెమ్మగిల్లినై.

"ఈ ఆశ్రమసౌందర్యం నన్ను ఆకర్షిస్తున్నది స్వామీ, మీ అనుజ్ఞ ఉంటే ఇక్కడే ఉండి, మీ అడుగుజాడల్లో తరిస్తాను" అన్నాను, అనుమతికోసం ఎదురు చూస్తూ.

స్వామి నా చెయ్యిపట్టుకుని, "కానీ, నాయనా! భగవంతుడు నీ కిందులోనే పరమావధి చూపిస్తే; అదట్లాగే కానీ, అన్నారు, వాత్సల్యంగా చూస్తూ. నాహృదయం ఆనందంతో గంతులేసింది. ఆశ్రమ ప్రాంతమంతా తళ తళ మెరిసిపోయింది. కృతజ్ఞతా పూర్వకంగా స్వామిపాదాలు కళ్ల కద్దుకున్నాను.

"చూడమ్మా - ఇకనుంచి యీయనను గూడా మనతో పాటే; జాగ్రత్తగా కని పెట్టి ఉండమ్మా" అన్నారు స్వామి, తాయి నుద్దేశించి తాయి తలఊపి, నావంక చూసింది. తారామండంలోని తళుకుల్లోని కులుకు ఆ కన్నుల్లో మెరిసింది. ఆశ్రమ వాటిక ఆనందంతో కలకలారావం చేసింది.

దగ్గర్లోనే మెరుస్తున్న శిఖరంవంక చూస్తూ, "చూడు నాయనా - యీ జీవితాల్లోని ఎన్ని అమూల్యక్షణాలు నిరుపయోగంగా వెళ్లిపోతయ్యో? చూడు - ఆ కొండ కొనలమీద ఎన్ని ప్రాంతాలు వేరే స్పర్శ ఎరగకుండా దాటిపోతయ్యో?" అన్నారు స్వామి; నేనూ, తాయీ అటు వేపే చూస్తున్నాం. ఉదయకాలపు సూర్యుని కాంతికి శిఖరం మెరిసిపోతున్నది.

"మనం నిర్మించుకున్న కవాటాలే మనని బాధిస్తాంటై నాయనా - ఎప్పుడన్నా మనుష్యులు చూడని నిర్జన ప్రాంతాల్లోని నైర్మల్యం అనుభవించి చూశావ్?" అన్నారు స్వామి. లేదని తలకాయ ఆడించాను వేలు పెట్టి చూపిస్తూ, "ఆ కొండ కొనమీద నిలబడి ఒక్కమాటు నీ చుట్టూ చూసుకో - అర్థంలేని నీ మనస్సులోని వ్యధల్ని యీ ప్రకృతి ఎట్లా వెక్కిరిస్తుందో గమనించుకో" అన్నారు.

తలకాయ వంచుకున్నాను; కళ్లల్లోని నీళ్లల్లో హృదయంలోని మలినాలు ప్రతిబింబిస్తున్నై.

"మన జీవితాల్లోని వ్యధలకు అచ్చం ఆశమాత్రమే కారణం గాదు నాయనా - నిష్కల్మష జీవితాల్ని గూడ కలచివేసేవి మనం ఊహించుకుంటున్న ఆశయాలు గూడా కావొచ్చు. గాలికి కొట్టుకొచ్చిన మనం, రాయిలా నిలబడి ప్రపంచంలో ఏదో సాధించాలనుకోవటం వెర్రిగాదూ?" అన్నారు స్వామి.

"కాని - శుష్క జీవితాలు గడపటం గణించదగ్గ విశేషం కాదుగా?" అన్నాను.

స్వామి చిరునవ్వు నవ్వి, "అది నీ వెర్రి. ఈ ప్రపంచంలో ఘన విశేషాలు సాధించటాని కెవరూ పుట్టలేదు. కాని అనుకోకుండా వచ్చిన మన. కర్మఫలితాల ఘనతకు మనం ఉక్రూతలూగిపోతాం; ఎవడు గొప్పవాడైనా వాడి గొప్పదనం అందులో ఏమీ లేదు" అన్నారు. నేను మాట్లాడ్లేదు.

"ముందు ముందు రాబోయే ప్రమాదాల్ని గురించి ముందుగానే భయపడి వికలమై పోవటం పిచ్చితనం నాయనా! లోకంలోని వ్యామోహాల్లో చిక్కుకుని చివరికి విలపించటమే ఇంతకంటె మేలు. చూడు, ఆ కొండరాళ్లు ప్రకృతిలోని ఎన్ని మార్పుల్ని ధిక్కరించి నిబ్బరంగా నిలబడ్డయ్యో? జడత్వంలోని చైతన్యం అదే" అన్నారు స్వామి, సాలోచనగా. నాకు పిచ్చెత్తినట్లైపోయింది. సూర్యుడు చెట్లచాటున మెరుస్తున్నాడు.

స్వామి మళ్ళీ కళ్లు మూసుకున్నారు; తాయి మెల్లిగా అక్కణ్నుంచి వెళ్ళిపోయింది. బరువెక్కిన హృదయంతో, స్వామి చూపించిన శిఖరం వంకే చూస్తూ, కూర్చుండిపోయినాను.

## 5

సుమారు మూడు గంటలైంది; సూర్యుడప్పుడే కొండ చాటు చేరాడు. సన్నని చలిగాలి ఆరంభమైంది. స్వామీజీ దగ్గర సెలవు తీసుకుని బైలుదేరాను, సన్నని కాలిబాటవెంటే. తన నిబ్బరానికి మురిసిపోతూ, ప్రపంచాన్నంతా చిన్నచూపు చూస్తున్నది ఆ పర్వతం. అక్కడక్కడ సన్నని గులకరాళ్లమీద కాళ్లు వేసినప్పుడల్లా జారుతున్నది. స్తంభీభూతమైన ఆ నిర్మల వాతావరణంలో జీవం తొణికిసలాడుతున్నది. నల్లని కొండరాళ్లమీద గంతులేస్తున్న సూర్యకిరణాల వేపు చూసి ప్రపంచం మరిచిపోయినాను.

కాలిబాట చిన్న ఎత్తైన గుట్ట పక్కగుండా మెలిక తిరిగింది. మలుపులోనే తాయి నిలబడి పొద్దున స్వామీజీ చూపించిన శిఖరంకేసి చూస్తున్నది. ఆ ముగ్ధమోహన మూర్తిని చూడగానే నాహృదయం ఎందుకో గంతులేసింది. నా కాలి సవ్వడి విని తాయి నావేపు చూసి, మళ్ళీ అటు తిరిగి, ఆవేపే చూడటం మొదలుపెట్టింది. మెల్లిగా వెళ్ళి వెనకనే నిలబడి, నేను గూడా, వెక్కిరిస్తున్న కొండ కొనకేసి చూడటం మొదలు పెట్టాను, ఆశగా.

"మీరుగూడ అక్కడికే బైలుదేరారా?" అన్నది మెల్లిగా; ఆ కంఠంలో ఆశ, ఆవేదన ఒణుకుతున్నై. నేను "ఆఁ" అన్నాను. తాయి మాట్లాడలేదు.

"నీవు ఆచోటికి చాలా మాట్లు వెళ్ళి ఉండాలి" అన్నాను సరిశయిస్తో.

దిగులుగా నవ్వింది: "అసలు ఆ వేపు చూడను గూడా లేదు" అన్నది, ఇంకా దీక్షగా చూస్తూ. నేను మాట్లాడ్లేదు; ఎక్కడో పక్షులు పలుకుతున్నై.

(55-వ పేజీ చూడండి)